నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna Every Wednesday Free Supplement
19 జూన్ 2024
పేజీలు 8

**చాంగే-6**

చంద్రుడి ఉపరితలం నుంచి శిలలు, మట్టి నమూనాలు సేకరించేందుకు ప్రయోగించిన చాంగే-6 మిషన్ విజయవంతమైందని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ మే 3న వెల్లడించింది. వెన్‌చాంగ్ శాటిలైట్ లాంచింగ్ సెంటర్ నుంచి లాంగ్ మార్చ్-5 రాకెట్ ద్వారా దీన్ని ప్రయోగించారు. భూమికి అవతలి దిక్కున ఉన్న చంద్రుడి ఉపరితలం (చంద్రుడి దక్షిణ ధ్రువం)పై చాంగే-6 ల్యాండ్ అయ్యి, అక్కడ 2 మీటర్ల లోతు నుంచి 2 కిలోల నమూనాలను సేకరించి తిరిగి భూమికి రానున్నది.

# థర్డ్ జనరేషన్ ఐఐటీలు

## ఐఐటీ పాలక్కడ్



- కేరళలోని పాలక్కడ్‌లో 2015లో దీన్ని ప్రారంభించారు. మొదట్లో దీన్ని అహల్య ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. ఐఐటీ మద్రాస్ మెంటార్‌గా వ్యవహరించింది. 2017లో శాశ్వత ప్రాంగణంలోకి క్యాంపస్‌ను మార్చారు. పాలక్కడ్‌కు సమీపంలో కంజికోడ్ అనే ప్రాంతంలో 500 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు. సహ్యాద్రి, నీల, మనోగత క్యాంపస్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ బీటెక్, ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నారు. అదేవిధంగా కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్, హ్యూమానిటీస్‌ను ఐటీవల ప్రారంభించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిన పశ్చిమకనుమలకు దగ్గర్లో ఈ సంస్థ ఉంది. అంతేకాకుండా కోయంబత్తూరు విమానాశ్రయానికి 60 కి.మీ దూరంలో ఉంది. పాలక్కడ్ రైల్వే స్టేషన్‌కు 14కి.మీ దూరంలో ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థలో 11 డిపార్ట్‌మెంట్లు/ సెంటర్లు ఉన్నాయి.
- ఐఐటీ పాలక్కడ్ డైరెక్టర్‌గా ప్రొ. డా.శేషాద్రి శేఖర్ వ్యవరిస్తున్నారు.

## ఐఐటీ తిరుపతి



- మూడో తరం ఐఐటీల్లో తిరుపతి ఒకటి. ఈ సంస్థకు మార్చి 2015లో శంకుస్థాపన చేశారు. దీనికి ఐఐటీ మద్రాస్ మెంటార్‌గా వ్యవహరిస్తుంది. టెంపుల్ టౌన్‌గా ప్రసిద్ధిగాంచిన తిరుపతిలో దీన్ని ఏర్పాటు చేశారు. 2015 నుంచి విద్యార్థులకు బీటెక్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నారు. 2017-18 నుంచి ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఇక్కడ ప్రారంభించారు. 2022లో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (ఎంపీపీ ప్రోగ్రామ్‌ను కూడా ఇక్కడ ప్రారంభించారు
- తిరుపతికి సమీపంలోని ఏర్పేడులోని పర్మనెంట్ క్యాంపస్‌లోకి మార్చారు. మొత్తం 548.3 ఎకరాల సువిశాల ప్రాంగణంలో దీన్ని నిర్మిస్తున్నారు. త్వరలో పూర్తి స్థాయి క్యాంపస్ అందుబాటులో రానున్నది.
- 114 మంది ఫ్యాకల్టీలు, 128 మంది స్టాఫ్, 1523 విద్యార్థులు ఉన్నారు
- ఈ సంస్థకు సమీపంలో ఐఐఎస్ఈఆర్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎస్వీ మెడికల్ కాలేజీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ, రేణిగుంట విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ 'శ్రీసిటీ', శ్రీహరికోట షార్ దీనికి దగ్గరలో ఉన్నాయి.
- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. కేఎన్ సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ ధార్వాడ్

- knowledge is one that liberates అనే నినాదంతో దీన్ని 2016లో ప్రారంభించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో 120 మంది విద్యార్థులతో మొదటి బ్యాచ్ ప్రారంభమైంది. ఐఐటీ బాంబే దీనికి మెంటార్‌గా వ్యవహరిస్తుంది. 470 ఎకరాల్లో ధార్వాడ్ ఐఐటీ శాశ్వత ప్రాంగణాన్ని నిర్మించారు.
- Sustainable Green Campus అనే థీమ్‌తో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుతం బీటెక్ కోర్సులను, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తున్నారు.
- సుమారు 1075 మంది విద్యార్థులు ఉన్నారు. హుబ్లీ రైల్వే స్టేషన్‌కు సుమారు 30 కి.మీ దూరంలో ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. వెంకాయప్ప ఏఆర్ దేశాయ్ వ్యవహరిస్తున్నారు.




## ఐఐటీ ధన్‌బాద్



- 1901లో ఇండియన్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం ప్రకారం ఇంగ్లండ్‌లోని రాయల్ స్కూల్ ఆఫ్ మైన్స్ నమూనాలో గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ మైనింగ్ ఇంజినీరింగ్‌ను 1926లో ప్రారంభించారు. తర్వాతి కాలంలో పలు కోర్సులను ప్రారంభిస్తూ 1967లో యూనివర్సిటీ హోదాను పొందింది. 1997 నుంచి ఐఐటీలతో పాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ (ఐఎస్ఎం)లో జేఈఈ ద్వారా ప్రవేశాలు కల్పించడం ప్రారంభించారు. 2015లో పార్లమెంట్ తీర్మానంతో ఐఎస్ఎంను 2016 నుంచి ఐఐటీగా మార్చారు. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో ఇది వేగంగా దూసుకుపోతుండటం విశేషం. అత్యంత విశాలమైన లైబ్రరీ, ల్యాబ్‌లు ఇక్కడ ఉన్నాయి.
- 'Arise, Awake, strive for the highest and be in the light' అనే నినాదంతో దీన్ని ఏర్పాటు చేశారు.
- కోల్‌కతాకు 260 కి.మీ దూరంలో 393 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.
- బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ టెక్, ఎంబీఏ కోర్సులను ఈ సంస్థ అందిస్తుంది.
- ప్రస్తుతం ప్రొ. సుకుమార్ మిశ్రా ఐఐటీ (ఐఎస్ఎం) ధనబాద్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ జమ్మూ

- ఇది మూడో తరం ఐఐటీ. దీన్ని 2016లో ప్రారంభించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మధ్య జరిగిన ఎంఓయూ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. జమ్మూకు సమీపంలోని జగ్‌తి గ్రామంలో 400 ఎకరాల్లో దీన్ని నెలకొల్పారు. పలౌరా క్యాంపస్‌ను పీహెచ్‌డీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ఐఐటీ ఢిల్లీ దీనికి మెంటార్‌గా వ్యవహరించింది. ఇక్కడ బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తున్నారు. జమ్మూ ఎయిర్‌పోర్టుకు 15 కి.మీ. దూరంలో ఉంది. జమ్మూ-తావి రైల్వే స్టేషన్‌కు 19 కి.మీ దూరంలో ఉంది.
- సుమారు 100 మంది ఫ్యాకల్టీలు, 1300 విద్యార్థులు, 11 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి.
- దీనికి డైరెక్టర్‌గా ప్రొ. మనోజ్ సింగ్ గౌర్ వ్యవహరిస్తున్నారు. ఈయన రెండో టర్మ్ డైరెక్టర్‌గా ఉన్నారు.



## ఐఐటీ గోవా

- మూడోతరం ఐఐటీల్లో గోవా ఒకటి. 2016లో తాత్కాలిక క్యాంపస్ గోవా ఇంజినీరింగ్ కాలేజీలో మొదట దీన్ని ప్రారంభించారు. పనాజీకి 21 కి.మీ దూరంలో 320 ఎకరాల్లో శాశ్వత క్యాంపస్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఐఐటీ బాంబే ఈ సంస్థకు మెంటార్‌గా వ్యవహరిస్తుంది. ఇక్కడ కంప్యూటర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అదేవిధంగా పీజీ, పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి.
- ఈ సంస్థ మోటో "Vidya Vinayena Deepyate"



- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. ధీరేంద్ర ఎస్ కట్టి వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ భిలాయ్



- మూడోతరం ఐఐటీల్లో భిలాయ్ ఒకటి. దీన్ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భిలాయ్‌లో 2016లో ప్రారంభించారు. ఉక్కు నగరంగా పేరుగాంచిన భిలాయ్‌కు దగ్గర్లోని కుటేలాభాటా గ్రామంలో పర్మనెంట్ క్యాంపస్ నిర్మించారు. దీన్ని రాయ్‌పూర్ విమానాశ్రయానికి 54 కి.మీ దూరంలో 445 ఎకరాల్లో నిర్మిస్తున్నారు.
- ఇక్కడ బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది. మొత్తం 11 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. రాజీవ్ ప్రకాశ్ వ్యవహరిస్తున్నారు.

## Scholarships

**Scholarship Name :** FAEA Scholarship 2024-25

**Description:** FAEA Scholarship 2024-25 is an opportunity offered by the Foundation for Academic Excellence and Access (FAEA) to Class 12 passed or first-year undergraduate students pursuing degrees in Arts, Commerce, Science, Engineering, or other technical and professional fields at any Indian institution.

**Eligibility:** Open for Class 12 students or first-year undergraduate students enrolled in a program offered by a recognized university, institution, or college in India, in fields including Arts, Comm erce, Science, Medical, Engineering, or other technical or professional disciplines. Applicants must belong to a socially and economically disadvantaged community, categorised as SC, ST, OBC, or BPL.

**Prizes & Rewards:** Tuition fees, maintenance allowance or hostel/mess charges and other allowances

**Last Date to Apply:** 30-06-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/FAEA2

**Scholarship Name :** Eternal University's Fully-Funded BCA Program for Aspiring Young Women 2024-27

**Description:** Eternal University in collaboration with NavGrurkul and Sri Badrika Ashram, invites applications for its BCA program from Class 12 passed female students domiciled in Himachal Pradesh, Punjab, and neighbouring states.

**Eligibility:** Open for female Indian nationals between the ages of 16 and 28 years. Applicants must be domiciled in Punjab, Himachal Pradesh, or neighbouring areas, and have passed Class 12 from a recognised institution. Students must be willing to pursue a BCA program at the university and have an annual family income of not more than ₹6 lakhs.

**Prizes & Rewards:** A waiver of ₹3.25 lakhs towards tuition fees, accommodation, food, and a laptop for the course duration

**Last Date to Apply:** 30-06-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/BCAY1